సంపుటి :02 సంచిక :177 పేజీలు :06

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శుక్రవారం 05, సెప్టెంబర్ 2025



భక్తజన హృదయాలను భక్తితో నింపిన బొజ్జ గణపయ్యకు వీడ్కోలు పలికే ఘడియలు వచ్చాయి. వరంగల్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం నుంచి వీధులన్నీ 'గణపపతి బప్పా మోరియా' నినాదాలతో మారుమోగాయి. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, ఘనంగా కొనసాగుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పోలీస్ విభాగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. నిమజ్జన కార్యక్రమాలను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

—అక్షర దర్బార్, వరంగల్

# వినాయకా.. వీడ్కోలిక !



## ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిమజ్జన వేడుకలు

- వీధి వీధినా గణపతి బప్పా మోరియా.. నినాదం
- కమిషనరేట్ పరిధిలో 2100 మంది పోలీసుల బందోబస్తు
- కమాండ్ కంట్రోల్ రూం నుంచి సీపీ సన్ ప్రీత్ సింగ్ పర్యవేక్షణ

05

# అవినీతి కట్టడికి యాప్



- నిర్మాణ దశలోనే ఫొటోలు అప్‌లోడ్
- లబ్ధిదారుడి చేతుల్లోనే అన్ని రకాల ఆప్షన్లు
- లబ్ధిదారులకు లంచాల బెడద తప్పుతుంది..
- ఇక సిబ్బంది చేతివాటానికి చెక్

## ఇందిరమ్మ ఇంటి పథకానికి కొత్త సాంకేతికత

02

కూడు.. గూడు.. గుడ్డ.. ప్రతి ఒక్కరి అవసరం.. ప్రతి పేదవాడు తనకు సొంతిల్లు ఉండాలనుకుంటాడు. ఎండొచ్చినా, వానొచ్చినా తన కుటుంబానికి రక్షణ కల్పించాలనుకుంటాడు. బయట అద్దెలు కట్టలేక, కొత్త ఇల్లు కట్టుకునే స్తోమత లేక సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నాడు. అలాంటి పేదలందరికీ ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు కట్టివ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించింది. మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గంలో 3,500 చొప్పున ఇళ్లు నిర్మిస్తున్నది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ డబ్బులు జమ చేయడంలో ఆలస్యం కాకుండా, అధికారుల చేతివాటానికి ఆస్కారం లేకుండా లబ్దిదారుల కోసం రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మొబైల్ యాప్ రూపం (ఫొటో క్యాప్చర్) తీసుకొచ్చింది. ఇంటి నిర్మాణం ముగ్గు, పునాది, గోడలు, శ్లాబ్ వంటి దశల్లో ఉన్నప్పుడు అధికారులు, సిబ్బంది ఫొటోలు తీసి మొబైల్ యాప్‌లో నమోదు చేస్తేనే లబ్ధిదారులకు నిర్మాణానికి సంబంధించి నిధులు జమ అయ్యేవి. అయితే, ఇటీవల కొన్ని ప్రాంతాల్లో ఇంటి నిర్మాణ దశను యాప్‌లో నమోదు చేసేందుకు, కొందరు లంచం అడుగుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని హౌసింగ్‌శాఖ ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో ఫొటో క్యాప్చర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా లబ్ధిదారులే నేరుగా తమ ఇంటి నిర్మాణ దశను మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసుకోవచ్చు. అధికారులు గురువారం ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

# నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయాన్ని కలిగించాలి

వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

04

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

## భూపాలపల్లి జిల్లాలో విషాదం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. భూపాలపల్లి పట్టణంలోని బాంబుల గడ్డ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. టాటా ఏస్ వాహనం డీకొనటంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మామ, అల్లుడు మరణించారు. మృతులను చిట్యాల మండలం బావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన కొడపాక నరసయ్య (50), కాల్వల సంజీవ్ (35) గా గుర్తించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించారు.

- అక్షరదర్బార్, భూపాలపల్లి

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**మహబూబ్ పల్లిలో ఘటన**

**బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ..**

భూపాలపల్లి, సెప్టెంబర్ 5 (అక్షర దర్బార్): భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని మహబూబ్‌పల్లిలో శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో కొమ్ము ప్రమీలకు చెందిన ఇల్లు దగ్ధమైంది. సమాచారం తెలిసిన ఎమ్మెల్యే జీఎస్సార్ వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని నష్టపోయిన కుటుంబాన్ని పరామర్శించారు. బియ్యం, దుస్తులు, టీవీ, ఇతర సామగ్రి కాలిపోయినట్లు పరిశీలించిన ఎమ్మెల్యే, బాధితులకు అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయం అందిస్తామని భరోసా ఇచ్చి, వెంటనే సహాయం అందించేలా అధికారులను ఆదేశించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు.



# లడ్డూ @ రూ.60 వేలు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగ లడ్డు వేలం నిర్వహించారు ఈ వేలం పాటలో చిలుకూరి వెంకటేశ్వర రెడ్డి (అమెరికా) రూ. 60 వేలకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు చెలుకూరి వెంకటేశ్వర రెడ్డిని ఘనంగా సన్మానించారు,







# అవినీతి కట్టడికి యాప్..!

## ఇందిరమ్మ ఇంటి పథకానికి కొత్త సాంకేతికత

- నిర్మాణ దశలోనే ఫొటోలు అప్ లోడ్
- లబ్ధిదారుడి చేతుల్లోనే అన్ని రకాల ఆప్షన్లు
- లబ్ధిదారులకు తప్పనున్న లంచాల బెడద
- ఇక సిబ్బంది చేతివాటానికి చెక్

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి**

కూడు.. గూడు.. గుడ్డ.. ప్రతి ఒక్కరి అవసరం.. ప్రతి పేదవాడు తనకు సొంతిల్లు ఉండాలనుకుంటాడు. ఎండొచ్చినా, వానొచ్చినా తన కుటుంబానికి రక్షణ కల్పించాలనుకుంటాడు. బయట అద్దెలు కట్టలేక, కొత్త ఇల్లు కట్టుకునే స్తోమత లేక సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నాడు. అలాంటి పేదలందరికీ ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు కట్టివ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించింది. మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గంలో 3,500 చొప్పున ఇల్లు నిర్మిస్తున్నది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ డబ్బులు జమ చేయడంలో ఆలస్యం కాకుండా, అధికారుల చేతివాటానికి ఆస్కారం లేకుండా లబ్ధిదారుల కోసం రాష్ట్ర గృహనిర్మాణశాఖ మొబైల్ యాప్ రూపం (ఫొటో క్యాప్చర్) తీసుకొచ్చింది. ఇంటి నిర్మాణం ముగ్గు, పునాది, గోడలు, శ్లాబ్ వంటి దశల్లో ఉన్నప్పుడు అధికారులు, సిబ్బంది ఫొటోలు తీసి మొబైల్ యాప్‌లో నమోదు చేస్తేనే లబ్ధిదారులకు నిర్మాణానికి సంబంధించి నిధులు జమ అయ్యేవి. అయితే, ఇటీవల కొన్ని ప్రాంతాల్లో ఇంటి నిర్మాణ దశను యాప్‌లో నమోదు చేసేందుకు, కొందరు లంచం అడుగుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని హౌసింగ్‌శాఖ ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో ఫొటో క్యాప్చర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా లబ్ధిదారులే నేరుగా తమ ఇంటి నిర్మాణ దశను మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసుకోవచ్చు. అధికారులు గురువారం ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు.

### - యాప్ లో అప్ లోడ్ ఇలా..

మొదట ఇందిరమ్మ ఇళ్లు అనే మొబైల్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అందులో బెనిఫిషియరీ లాగిన్‌కు వెళ్లాలి. అక్కడ డాష్ బోర్డులోకి వెళ్లి లబ్ధిదారుడి పేరు, మొబైల్ నంబర్, గ్రామం నమోదు చేయాలి. అనంతరం ఫొటో క్యాప్చర్ ఆప్షన్ వస్తుంది. ఇంటి నిర్మాణం ఏ దశలో ఉందో అడుగుతుంది. ఆ వివరాలను నమోదు చేయాలి. అనంతరం ఆ దశకు సంబంధించిన ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలి. ఇంటి నిర్మాణ విస్తీర్ణ వివరాలను కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. తర్వాత ఇంటికి సంబంధించిన జియో కోఆర్డినేట్ వివరాలను చూపుతుంది. వీటికి సంబంధించిన చిత్రాలు యాప్‌లో ఉంటాయి. యాప్‌లో అడిగే ప్రశ్నలకు అవును/కాదు అని సమాధానం చెప్పాలి. తర్వాత ఇంటి నిర్మాణ దశ అప్‌లోడ్ అవుతుంది. ఎవరైనా లబ్ధిదారుడు తప్పుడు ఫొటోలను అప్‌లోడ్ చేస్తే స్థానిక అధికారుల, సిబ్బంది విచారణలో బయటపడుతుంది. త్వరలోనే లబ్ధిదారులకు ఈ యాప్‌నకు సంబంధించి అధికారులు అవగాహన కల్పించనున్నారు. మరోవైపు లబ్దదారులు ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలను సరిచేసుకోవాలని సర్కార్ సూచించింది. ప్రక్రియ పూర్తయితే లబ్ధిదారుల ఖాతాల్లోకి సులభంగా సొమ్ము జమ అవుతుంది. లబ్ధిదారులకు ఇది చివరి అవకాశం అని సర్కార్ ఇప్పటికే ప్రకటించింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ఇండియా (ఎన్పీసీఐ), ఆధార్ పేమెంట్ బ్రిడ్జి సిస్టం (ఏపీబీఎస్) ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు సొమ్ము చెల్లిస్తున్నది.

### క్షేత్రస్థాయిలో సమస్యలు..

400 నుంచి 600 చదరపు అడుగుల మధ్యనే ఇల్లు నిర్మించాలన్న ప్రభుత్వం షరతుతో కొందరు అయోమయంలో పడుతున్నారు. కొన్ని కేసుల్లో ఈ పరిమితిని మించడంతో మొదటి విడత బిల్లులు నిలిచిపోయాయి. ప్రభుత్వం తొలి విడతగా రాష్ట్రవ్యాప్తంగా 70,122 ఇళ్లకు అనుమతులు ఇచ్చింది. వీటిలో ఇప్పటికే 3 వేల ఇండ్లకు పునాదులు లేచాయి. వారిలో సుమారు 280 మంది లబ్ధిదారులు 600 చదరపు అడుగులకు పైగా నిర్మాణాలు చేపట్టారని అధికారులు గుర్తించారు. ఈ కారణంగా వారికి ఇవ్వాల్సిన రూ.లక్ష తొలి బిల్లును అధికారులు నిలిపివేశారు. పునాదిలో మార్పులు చేయకపోతే బిల్లులు చెల్లించేది లేదని అధికారులు తేల్చిచెప్పారు. దీనిపై లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గతంలో సొంత స్థలం ఉంటే, తమకు ఇష్టమైనంత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవచ్చని, రూ.5 లక్షలు మంజూరు చేస్తామని చెప్పింది. మోడల్ ఇళ్లను చూపించి ఎలాంటి నిబంధనలు లేవు అన్నట్టు ప్రకటించింది. కానీ, ఇప్పుడు పరిమితి విధించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలతో పాటు మేమూ మా డబ్బుతో అదనంగా ఖర్చు పెట్టి ఇల్లు కట్టుకుంటున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో పరిమితులు పెట్టడం ఎంతవరకు సమంజసం? ఇప్పుడు బిల్లులు ఆపేస్తే మా పరిస్థితి ఏమిటి?' అని కొందరు లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ ప్రకారం, ముందుగా 400 చదరపు అడుగుల్లోనే ఇల్లు నిర్మించాలన్నది అసలైన నిబంధన. కానీ పేదల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అదనంగా 200 చదరపు అడుగులు చేర్చినట్లు వారు పేర్కొన్నారు. అయితే దీనికి మించి కట్టినవారికి మాత్రం బిల్లులు మంజూరు చేయబోమని తేల్చేశారు.



# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

అక్షర దర్బార్, చిట్యాల : జీఎస్టీ పన్ను తగ్గింపులను స్వాగతిస్తూ చిట్యాల మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, వ్యవసాయ యంత్రాలు, ఎరువులపై పన్నులను తగ్గించడం, ఆరోగ్య–జీవిత భీమా ప్రీమియం పై పన్ను పూర్తిగా ఎత్తివేయడం మధ్యతరగతి ప్రజలకు దసరా–దీపావళి కానుకలాంటిదని అన్నారు. ఈ పన్ను సంస్కరణలు దేశ ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, గజనాల రవీందర్, మార్తా అశోక్, పెరుమాండ్ల రాజు, అనుప మహేష్, చింతల రాజేందర్, కేంసారపు ప్రభాకర్, తీగల వంశీ, సేనా రెడ్డి పాల్గొన్నారు.



# గురువులను సన్మానించిన మల్లేశం గౌడ్

అక్షర దర్బార్, పరకాల: గురుపూజ సందర్భంగా పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ శుక్రవారం తన గురువులను గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన తనకు విద్యాబోధన చేసి, జీవితానికి ఒక మార్గం చూపిన ఆముదాలపెల్లి తిరుపతి, దండ్రే దశరథం ల ఆశీస్సులు తీసుకొని వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, "జీవితంలో విజయపథం వైపు నడిపించేది గురువులే. వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనకు రక్షణ కవచంలా ఉంటాయి. నన్ను తీర్చిదిద్దిన గురువులను సన్మానించడం నాకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉంది" అని తెలిపారు.

# గణేష్ శోభాయాత్రలో పాల్గొన్న కలెక్టర్



అక్షర దర్బార్, భూపాలపల్లి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన గణేష్ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నవరాత్రుల సందర్భంలో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న శోభాయాత్ర గంగమ్మ వడికి చేరుకున్న వేళ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలు ఐకమత్యం, ఆనందోత్సాహాలతో శోభాయాత్రను నిర్వహించాలని పిలుపునిచ్చిన కలెక్టర్, సంప్రదాయాలు–సాంప్రదాయ విలువలు కాపాడేలా వేడుకలు 9 రోజులపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. నిమజ్జనం కూడా సాఫీగా, ప్రశాంత వాతావరణంలో పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , కలెక్టరేట్ సి. సూపరింటెండెంట్ ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్ర ప్రశాంతంగా జరగాలి

### మొగుళ్లపల్లి ఎస్సై బొరగాల అశోక్



అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: గణపతి నిమజ్జనం ప్రశాంతంగా జరగాలని ఎస్సై బొరగాల అశోక్ సూచించారు. అధిక శబ్దం చేసే డీజేలు, లేజర్ లైట్లు, బాణాసంచా నిషేధం చేయాలని, మత్తులో ఉన్న డ్రైవర్లను అనుమతించరాదని తెలిపారు. రెచ్చగొట్టే నినాదాలు, మతస్థలాల దగ్గర ఊరేగింపులు నివారించాలని, ప్రతి విగ్రహం ఉదయం బయలుదేరేలా చూడాలని, వాహనాలపై పరిమితికి మించి వెళ్లకూడదని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా జరగాలని ఆయన పిలుపునిచ్చారు.



# కేసీఆర్ పై సీబీఐ విచారణ నిలిపివేయాలి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- మొగుళ్లపల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై జరుగుతున్న సీబీఐ విచారణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మొగుళ్లపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ధర్నా, ర్యాలీ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు బల్లురి తిరుపతి రావు ఆధ్వర్యంలో పిఎసిఎస్ సొసైటీ నుండి చౌరస్తా వరకు నిరసన ర్యాలీ కొనసాగి, అనంతరం రోడ్డు పై ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ రైతులకు యూరియా ఎరువు సరఫరాలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అలాగే కేసీఆర్‌పై జరుగుతున్న సీబీఐ విచారణను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నరహరి పద్మ, వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్, మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, పిడిసిల్ల సర్పంచ్ నయనకంటి ప్రభాకర్ రెడ్డి, గడ్డం రాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

అక్షర దర్బార్, భూపాలపల్లి : జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలంలో BNRKS ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రమశక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ కార్మికుల పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ప్రమాద బీమా, మరణ పరిహారం, అంగవైకల్యం పరిహారం మొత్తాలను రెండింతలు పెంచిందని తెలిపారు. కార్మికులకు శాశ్వత కార్డులు, నెలకు రూ.5 వేల పెన్షన్, రూ.1 లక్ష లోన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కొండపర్తి ఇస్తారు, ఇటుకలు రమేష్, ఎంజాల రమేష్, కూనారపు కుమార్, కుంచాల సుబ్బారావు, బుర్కుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల రాజయ్య సంతాపం



అక్షర దర్బార్, పరకాల: మాజీ డిసిసిబి డైరెక్టర్ పూజారి సాంబయ్య గౌడ్ 9వ రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టీఎస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కట్కూరి దేవేందర్ రెడ్డి, దాసరి బిక్షపతి, బొమ్మకంటి చంద్రమౌళి, ఇనగల రమేష్, కొత్తపల్లి రవి, మంద నాగరాజు, బొచ్చు జెమిని, మంద శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# 8న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్

అక్షర దర్బార్, చిట్యాల : అన్ని వర్గాల పెన్షన్ల పెంపు కోసం ఈ నెల 8న భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరగనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ పిలుపునిచ్చారు. వికలాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకి, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల చేయూత పెన్షన్లను రూ.4 వేలకి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇస్తున్నారని, కానీ తెలంగాణలో మాత్రం మోసం జరిగిందని విమర్శించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల వికలాంగులు, చేయూత పింఛన్ దారులు మహాధర్నాకు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. పెన్షన్ పెంపు అమలయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని శంకర్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు నిరాశే

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి



అక్షర దర్బార్, పరకాల: బీఆర్ఎస్ నడికూడ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కౌకొండ, సర్వాపూర్, ధర్మారం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను నిరాశపరుస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్, నల్లెల లింగమూర్తి, సమన్వయ కమిటీ సభ్యులు సుధాటి వెంకటేశ్వర్ రావు, లింగాల తిరుపతి, పాలకుర్తి సదానందం, సురాబు శ్రీకాంత్, గుడికందుల శివ, అలాగే మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

### ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

అక్షర దర్బార్, నర్సంపేట: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి విమర్శించారు. వరంగల్‌లో జరిగిన పార్టీ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష ప్రభుత్వాలను అస్థిరపరిచే ఉద్దేశ్యంతో ఆర్టికల్ 130 సవరణకు పూనుకున్నారని ఆరోపించారు. బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించడమే కేంద్రం నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు మద్దతు ధర చట్టం చేయకపోవడం, విదేశీ పత్తి దిగుమతులపై సుంకం ఎత్తివేయడం పత్తి రైతులను నష్టపరిచిందని విమర్శించారు. నిత్యావసరాల ధరలు మూడింతలు పెరిగినా శ్రమజీవుల వేతనాలు పెరగలేదని, కానీ పెట్టుబడిదారుల ఆస్తులు అనేక రెట్లు పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పాలన కార్పొరేట్ శక్తుల కోసం మాత్రమే పనిచేస్తోందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్య ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూడా రేవంత్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దారపు రమేష్, గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, నాగెల్లి కొమురయ్య, వంగల రాధసుధ, మాలోతు సాగర్, కేశెట్టి సదానందం, కొత్తకొండ రాజమౌళి పాల్గొన్నారు.





## ప్రతిపక్షాలు ఊహించని విధంగా మోడీ జీఎస్టీ నిర్ణయం

అక్షర దర్బార్, భూపాలపల్లి : ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ తగ్గించడంపై భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో బీజేపీ నేతలు పాలాభిషేకం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, అర్బన్ కార్యదర్శులు మనోహర్ రెడ్డి, జోరు కృష్ణ మాట్లాడుతూ ఆహార పదార్థాలు, ఎరువులు, భీమాపై పన్నులు తగ్గడం ప్రజలకు ఊరట కలిగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బట్టు రవి, కంబాల రాజయ్య, ఉనుకొండ రామకృష్ణ, ఊరటి మునేందర్, పోన్నం శ్రీనివాస్, తాండ్ర హరీష్, తోట్ల స్వామి, అక్కపెళ్లి కొమురయ్య, గట్ల శ్రీనివాస్, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## ‘బాలాజీ’లో ఘనంగా గురుపూజోత్సవం

అక్షర దర్బార్, నర్సంపేట: మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని బాలాజీ టెక్నో స్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా. ఎ. రాజేంద్రప్రసాద్ రెడ్డి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, ఉపాధ్యాయులను సన్మానించారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు. డా. ఏ. వనజ మాట్లాడుతూ రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శమని అన్నారు.




## జూకల్ పాఠశాలలో గురుపూజోత్సవం

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలంలోని జూకల్ ప్రభుత్వం పాఠశాలలో పూర్వ విద్యార్థి పోలీస్ బాబన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోరుకుల కావ్య ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఉపాధ్యాయులకు శాలువాలు, మెమెంటోలు, పండ్లతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు రోకుల సంపత్, బండి రాజమౌళి, మహమ్మద్ ఉస్మాన్ అలీలను ప్రత్యేకంగా సన్మానించారు. మాజీ ఎంపీటీసీ జంబుల తిరుపతి, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, గ్రామ ప్రముఖులు, తల్లిదండ్రులు పాల్గొనగా, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వేదుకలకు ఆకర్షణ చేకూర్చారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా : చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన సింగిరెడ్డి ఇంద్ర, యార సంధ్యారాణి, ఎరుకల రాజు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు ఎరుకల కృష్ణమూర్తి, ఎరుకల శ్రీనివాస్, పెండ్లి సాయిలును పరామర్శించి వారి ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





- గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి
- జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం
- ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులు గురువులు

అక్షరదర్బార్, వరంగల్ : “తరగతి గదుల్లో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులు గురువులే” అని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఆకుతోట ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఘనంగా గురుపూజోత్సవం జరిగింది. మేయర్ సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గురువుల స్థానం తల్లిదండ్రుల కంటే గొప్పదని, చదువు జీవితాన్ని మార్చదని, చదువు నేర్పే గురువు విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలు, నాణ్యమైన విద్యతోపాటు నైతిక విలువలు, క్రమశిక్షణ బోధించే వారేనని అన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇచ్చిన జన్మకు ఎంత ప్రాధాన్యత ఉందో, ఉపాధ్యాయులు ఇచ్చిన విద్యకు అంతకంటే ఎక్కువ విలువ ఉంటుందని అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నేడు తాను ఉన్న స్థానానికి కారణం గురువులని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 62 మందిని అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, డీఈఓ రంగయ్య నాయుడు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయం కలిగించాలి

**వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**



అక్షరదర్బార్, హనుమకొండ : నేరం చేస్తే కోర్టుల్లో శిక్ష తప్పదన్న భయాన్ని నేరస్తులలో కలిగించాల్సిన అవసరం ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో ట్రయల్ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను సత్కరించి ప్రశంసపత్రాలు అందజేశారు. సీపీ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు కమిషనరేట్ పరిధిలో 16 కేసుల్లో శిక్షలు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో 6 హత్య కేసుల్లో 5 కేసులకు యావజ్జీవ కారాగార శిక్ష, ఒక కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష విధించబడ్డదని చెప్పారు. అదేవిధంగా 4 అత్యాచార కేసుల్లో 2 కేసులకు జీవిత ఖైదు, మరో 2 కేసులకు 20 సంవత్సరాల శిక్ష పడిందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ మానభంగం కేసులో 7 సంవత్సరాలు, చోరీ, ఇతర కేసుల్లో మూడేళ్ల చొప్పున శిక్షలు విధించబడ్డాయని వెల్లడించారు. నిందితులకు శిక్షలు పడటం వల్ల బాధితులకు న్యాయం జరుగుతుందని సీపీ పేర్కొన్నారు. శిక్షల శాతం పెరగడానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని కోర్టు మానిటరింగ్ అధికారిగా నియమించామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, జాయింట్ డిప్యూటీ డైరెక్టర్ రాములు, డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ, సీసీఆర్బీ ఏసీపీ డేవిడ్ రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సంతోషి, శ్రీనివాస్, వాసుదేవ రెడ్డి, పావని, రాజమల్లారెడ్డి, దుర్గాబాయి, భరోసా కేంద్ర న్యాయవాది నీరజతో పాటు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలేను స్మరించుకోవాలి

అక్షర దర్బార్, చిట్యాల: మహిళా విద్యకు మార్గదర్శకురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని స్మరించుకుంటూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరపాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం రాకముందే సావిత్రిబాయి తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో తొలి పాఠశాలను ప్రారంభించి మహిళలకు, బడుగు వర్గాలకు విద్య అందించారని గుర్తుచేశారు. సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు కృషి చేసిన సావిత్రిబాయి త్యాగం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ

అక్షర దర్బార్, భూపాలపల్లి టౌన్: భూపాలపల్లి బాంబుల గడ్డ దగ్గర శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిట్యాల మండలం బావుసింగపల్లి గ్రామానికి చెందిన కొండపాక నర్సయ్య, కలవల సంజీవ్ దుర్మరణం చెందగా, కమలాపూర్ గ్రామానికి చెందిన బోన్ల సారక్క గాయపడ్డారు. వంద పడకల ఆసుపత్రిలో మృతదేహాలను సందర్శించి, గాయపడిన వారిని పరామర్శించిన భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ, “మీరు అధైర్యపడవద్దు, నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను” అని భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యాకన్నగూడెం-వెంకటాపురం సీపీఐ(ఎం) పాదయాత్ర

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం: భద్రాచలం–వెంకటాపురం ప్రధాన రహదారి గుంతలతో దెబ్బతిన్న నేపథ్యంలో రహదారి నిర్మాణా నికి రూ.100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 6, 7 తేదీల్లో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో యాకన్నగూడెం నుంచి వెంకటాపురం వరకు పాదయాత్ర జరుగనుంది. సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు వివరాల ప్రకారం, శనివారం యాకన్నగూడెంలో ప్రారంభమయ్యే పాదయాత్ర మధ్యాహ్నం సూరవీడు, సాయంత్రం ఆలుబాక చేరుకోనుంది.

ఆదివారం ఆలుబాక నుండి ప్రారంభమై వెంకటా పురం మండల కేంద్రంలో ముగుస్తుంది. ముగింపు సభలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి.రెడ్డి సాంబశివ పాదయాత్రకు హాజరవుతారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు, నాయకులు ఈ పాదయాత్రకు సహకరించాలని గ్యానం వాసు పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీను, కట్ల నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.





# వినాయకా.. వీడ్కోలిక!

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిమజ్జన వేడుకలు
- వీధి వీధినా గణపతి బప్పా మోరియా.. నినాదం
- కమిషనరేట్ పరిధిలో 2100 మంది పోలీసుల బందోబస్తు
- కమాండ్ కంట్రోల్ రూం నుంచి సీపీ సన్ ప్రీత్ సింగ్ పర్యవేక్షణ

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్, కాజీపేట, హనుమకొండ ట్రై సిటీలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో శుక్వవారం వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో నడుస్తున్నాయి. వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ పర్యవేక్షణలో 2100 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలిసి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద సంప్రదాయ బద్ధంగా కొబ్బరికాయ కొట్టి నిమజ్జన కార్యక్రమా లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం కార్పొరే షన్ ద్వారా రూ.1 కోటి 20 లక్షలు కేటాయించా మని, నగరంలోని 17 ప్రధాన చెరువులలో సుమారు 6,500 విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. పోలీస్, రెవెన్యూ, ఇరి గేషన్, మత్స్య, బల్దియా శాఖల అధికారులు క్షేత్రస్థా యిలో అందుబాటులో ఉండి ప్రక్రియను పర్యవేక్షిస్తా రని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని వారు స్పష్టం చేశారు. నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన సౌకర్యా లను అధికారులు వివరించారు. ఒక్క చిన్న వడ్డేపల్లి చెరువు వద్దకే సుమారు 4,000 విగ్రహాలు వస్తాయని అంచనా వేసి, ఇక్కడ 7 భారీ క్రేన్‌లను ఏర్పాటు చేశారు. ఉర్సు గుట్ట, గురజాల, పర్వతగిరి చెరువుల వద్ద కూడా ఇదే తరహా ఏర్పాట్లు చేశారు. సిబ్బంది కొరత లేకుండా ఇరిగేషన్, పారిశుద్ధ్య, మత్స్య శాఖలకు చెందిన ఉద్యోగులు మూడు షిఫ్టుల్లో నిరంతరం విధుల్లో ఉంటారని కమిషనర్ చాహత్ బాజ్‌పాయి తెలిపారు. భద్రతా చర్యల్లో భాగంగా 71 మంది గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని, శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక నియంత్రణ చర్యలు చేపట్టామని అన్నారు. శనివారం మధ్యాహ్నం వరకు కొనసాగే ఈ నిమజ్జన ప్రక్రియను విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేస్తారని వారు పేర్కొన్నారు.

## - కమాండ్ కంట్రోల్ నుంచి పరిశీలన

గణేష్ నిమజ్జనాలు, శోభాయాత్రలకు సంబంధించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను, నిమజ్జన ప్రాంతాలు, శోభాయాత్ర నిర్వహించే మార్గాలలో ప్రస్తుత స్థితిగ తులపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ పోలీస్ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ నుంచి పర్య వేక్షించారు. నిమర్జనం, శోభాయాత్రకై ఏర్పాటు చేసిన 583 సీసీ కెమెరాలకు సంబంధించిన దృశ్యాలను కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసులు తిలకిస్తారని సీపీ తెలిపారు.





నడికూడ మండలంలో..



కాటారం మండల కేంద్రంలో



పరకాల మండల కేంద్రంలో



చలివాగులో గణనాథుల నిమజ్జనం




# కాళేశ్వరం కేసులో కీలక పరిణామం

- హైదరాబాద్ కు వచ్చిన సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్
- కిందిస్థాయి అధికారులతో భేటీ

అక్షరదర్బార్, హైదరాబాద్: సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) చేతికి కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ తాజాగా హైదరాబాద్‌లోని కోఠి సీబీఐ కార్యాలయంలో కిందిస్థాయి అధికారు లతో భేటీ అయినట్లు తెలిసింది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై విచారణ నేపథ్యంలో సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పర్యటనపై ప్రాధాన్యత నెలకొంది. ప్రాజెక్టు కేసు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పరిధి లోకి వెళ్లింది. రాష్ట్రంలో రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసిన ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కాగా ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఈ నెల 1న సీబీఐ డైరెక్టర్‌కు, కేంద్ర హోంశాఖకు పంపారు. ఈ క్రమంలో సీబీఐ డైరెక్టర్ హైదరాబాద్ పర్యటన చర్చాంశనీయంగా మారింది.

# బీఆర్ఎస్ లో భారీగా చేరికలు

అక్షర దర్బార్, వెంకటాపురం (నూగూరు): మండలంలోని వీరభద్ర వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పది కుటుంబాలు, 30 మంది కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సీనియర్ నాయకులు మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్ పార్టీ కండువా కప్పి వారిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ పదేళ్ల పరిపాలన దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గొడవర్తి నరసింహ మూర్తి, గంప రాంబాబు, పొన్నగంటి కృష్ణారావు, మంచెర్ల నాగరాజు, పోడెం సురేష్, సోలం సుధాకర్, బంధ సాంబం, ధర్రాజు కృష్ణమూర్తి, గుమ్మెల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, భూపాలపల్లి (మంజూరునగర్) : విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. గణపతి నవరాత్రుల్లో భాగంగా మంజూరునగర్ పాత కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ లలితా త్రిపుర సుందరి దేవాలయంలో సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ సంపత్ రావు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్
విప్లవంలో
భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం
QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా
వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915